క్లుప్తంగా

నేడు మత్స్యగిరి ఆలయం మూసివేత

వలిగొండ : సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహా స్వామి ఆలయాన్ని ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు నిత్య పూజలు, నివేదన పూర్తిచేసి ద్వారా బంధనం చేయనున్నట్లు ఆలయ చైర్మన్ నరేష్ రెడ్డి కార్య నిర్వహణ అధికారి మోహన బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 6 గంటలకు సంప్రోక్షణ చేసి ఆలయం తెరువనున్నట్లు పేర్కొన్నారు.

నేడు కంటి వైద్యశిబిరం

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, దోనూరి జైపాల్‌రెడ్డి, రవి, బచ్చనగోని కిరణ్‌కుమార్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్యా శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

స్థల పరిశీలన


స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు : పట్టణంలోని పెద్ద చెరువు వద్ద తెలంగాణ అమర వీరుల భవనం, తెలంగాణ మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి విగ్రహ ఏర్పాటుకు శనివారం ఎమ్మెల్యే మందుల సామేల్ స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17న నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో తెలంగాణ అమర వీరుల భవనం, తెలంగాణ మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి విగ్రహ ఏర్పాటు శంకుస్థాపన చేయిస్తానని తెలిపారు. టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారినప్పుడే తెలంగాణ ప్రజలు ఆ పార్టీని రాష్ట్రం నుంచి తరిమికొట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు, మండల కార్యదర్శి రాచకొండ బాలరాజు, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్లు ఎండీ .సమీర్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, నాయకులు పురుగుల వెంకన్న, మందుల సురేష్, పల్లపు సమ్మయ్య, మెంట నగేష్, రాజు, స్వామిరాయుడు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి : తెలంగాణ విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం యాదాద్రి సర్కిల్ నూతన రీజనల్ కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా డొడ్డి యాదగిరి, ఉపాధ్యక్షుడిగా యాట స్వరూప, ప్రధాన కార్యదర్శిగా బోయ మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుగులోతు లుంబానాయక్, సంయుక్త కార్యదర్శిగా సుదర్శన్, ఆర్గనైజింగ్‌సెక్రటరీగా జైపాల్, కోశాధికారిగా మల్లేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్‌పీడీసీఎల్ కంపెనీ అధ్యక్ష, కార్యదర్శుల నరసింహ, శ్రీకాంత్‌ల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఈ సుదీర్‌కుమార్, సంఘం డివిజన్ అధ్యక్షులు జానకిరామ్, కార్యదర్శులు శ్రీనివాస్, చిన్ననాయక్, చౌటుప్పల్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సూర్యనారాయణ, బిక్షపతి, జంగయ్య, లింగస్వామి, అశోక్, మహేష్, భాస్కర్, వెంకన్న పాల్గొన్నారు.

కుమ్మరి సంఘం కార్యవర్గం..

మోత్కూరు : మండలంలోని పనకబండ గ్రామ కుమ్మరి సంఘం గ్రామ కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాదారపు రమేష్, ప్రధాన కార్యదర్శిగా మారుపాక శేఖర్, కోశాధికారిగా నిలిగొండ నరేష్, మరో 8 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం మండల కన్వీనర్ మారుపాక భిక్షపతి, కో కన్వీనర్ నరుకుడు బిందెల శ్రీనివాస్ తెలిపారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

యాదగిరిగుట్ట : ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గడ్డం వెంకటేష్, పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్ అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై శనివారం సీపీఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ సీనియర్ నాయకులు బండ్రెడ్డి ఈశ్వర్ రెడ్డి, ఎస్‌కె లతీఫ్, కాలనీవాసులు కల్పన, లత, సత్యనారాయణ, దివ్య, బాలమణి, బిక్షపతి, చంద్రకళ, భాగ్యలక్ష్మి, చంద్రమౌళి, అరుణ, శంకరమ్మ, స్వరూప, మహేశ్వరి పాల్గొన్నారు.

చీర్ల లింగమ్మకు నివాళి

బొమ్మలరామారం : మండలంలోని సోలిపేట గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ చీర్ల రాజేశ్వర్ మాతృమూర్తి లింగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ శనివారం రాజేశ్వర్‌ను పరామర్శించారు. అనంతరం లింగమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్, ఫక్కీరు రాజేందర్ రెడ్డి, వినోద్ నాయక్, మాజీ సర్పంచ్‌లు నవీన్ గౌడ్, రవీందర్ రెడ్డి, కృష్ణానాయక్, పరమేష్ నాయక్, రెడ్డి నాయక్ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మూల మలుపులు

- రోడ్లకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లు
- కానరాని సూచిక, హెచ్చరిక బోర్డులు
- నిత్యం జరుగుతున్న ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు


సైదాపురం సమీపంలో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గాల్లో ఉన్న మూల మలుపులు ప్రమాదకరంగా మారాయి. రోడ్లకు ఇరువైపులా ఏపుగా చెట్లు పెరగడంతో మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కన్పించక నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతున్నాయి. మూల మలుపుల వద్ద కనీసం సూచిక, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాదగిరిగుట్ట–రాజపేట మధ్య సైదాపురం గ్రామ సమీపంలో గల మూల మలుపులతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వందలాది మంది వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుండడంతో రోడ్డు రద్దీగా ఉంటుంది. మూలమలుపుల వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. ఇటీవల యాదగిరిగుట్ట నుంచి రాజపేట వైపుకు వెళ్తున్న ఒక లారీ మూలమలుపుల వద్దకు అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో డ్రైవర్‌కు గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. యాదగిరిగుట్ట– దాతర్‌పల్లి గ్రామాల మధ్య ఉన్న మూల మలుపుల వద్ద ఏపుగా కంప చెట్లు పెరగడంత ఎదురుగా వచ్చే వాహనాలు కన్పించడం లేదు. వంగపల్లి–మహబూబ్‌పేట, మసాయిపేట–కాచారం గ్రామాల మధ్య ఉన్న మలుపుల వద్ద ఎలాంటి సూచిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న మూల మలుపులు, డేంజర్ స్పాట్‌ల వద్ద వాహనాల వేగాన్ని తగ్గించడానికి చర్యలు తీసుకోవడంతో పాటు సూచిక, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి



సైదాపురం గ్రామం వద్ద ఉన్న మూలమలుపుల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. సైదాపురం గ్రామం వద్ద ఉన్న రోడ్డు అలైన్‌మెంట్‌ను సరిచేస్తే బాగుంటుంది. అధికారులు కనీసం స్పీడ్ బ్రేకర్‌లు, సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయడం లేదు.

– బాలయ్య, సైదాపురం

పట్టించుకోవడం లేదు



ప్రమాదకరంగా ఉన్న మూలమలుపుల వద్ద అధికారులు ఇండికేషన్‌లు, రేడియం స్టిక్కర్‌లు, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి. వీటితో వాహనదారులను అప్రమత్తం చేయవచ్చు. కానీ అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైన మూల మలుపుల వద్ద ప్రమాదాల నియంత్రణకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

– బీజాడి కుమార్, కాచారం

అలైన్‌మెంట్ మార్చాలని రాస్తారోకో


రాస్తారోకో నిర్వహిస్తున్న రైతులు

సంస్థాన్ నారాయణపురం : రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తూ పలు రైతు సంఘాల ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పుట్టపాక గ్రామంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ ఏళ్ళగా తరబడి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న భూములను తీసుకుని మా పొట్టకొట్టదని ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్ఎండీఏ ప్రకటించిన ఈ అలైన్‌మెంట్‌తో రైతులకు తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు పలు పార్టీ నాయకులు మద్దతు తెలిపారు.

జిట్టా బాలకృష్ణా రెడ్డికి నివాళి


భూదాన్‌పోచంపల్లి : జిట్టా బాలకృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో జిట్టా బాలకృష్ణా రెడ్డి అభిమానుల ఆధ్వర్యంలో శనివారం జిట్టా బాలకృష్ణారెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొమ్ము భానుచందర్, ముద్దం సత్యం, రామిడి నరేందర్‌రెడ్డి, బాలెం రామకృష్ణ, చేరాల నిఖిల్, రావుల యాదగిరి, నాగరాజు పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు జిట్టా బాలకృష్ణారెడ్డి వర్ధంతిని నిర్వహించారు. టేకులసోమారంలోని సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బడుగు సత్యనారాయణ, చిలుగూరి సత్తిరెడ్డి, పనుమటి దామోదర్ రెడ్డి, కంకల కిష్టయ్య, రాహూఫ్, మస్క నర్సింహా, నానచర్ల రమేష్, వంశీ, శంకర్, కంకల శ్రీనివాస్, కూర వెంకన్న, అఫ్రోజ్, బొల్లు శ్రీను, మైసోల్ల మత్స్యగిరి, పలుసం రాజు, సమ్మద్, బత్తిని రవీందర్, పబ్బు స్వామి తదితరులు పాలొన్నారు.

పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం


ఆలేరులో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు


మోత్కూరు : పీఎం నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఆలేరు: జీఎస్టీ స్లాబ్‌లను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శనివారం ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్ నాయకులు సుంకరి సృజన్‌కుమార్,ఎలుగల వెంకటేష్, కామిటికారి కృష్ణ, తునికి దశరథ, వడ్డేమాన్ నరేందర్,తోట మల్లయ్య, పాశికంటి సోమయ్య పత్తి రాములు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం పీఎం నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్, కొప్పుల యాదిరెడ్డి, బందారపు లింగస్వామి, సిఎస్ రెడ్డి,రాచకొండ కృష్ణ, బంధారపు రాములు ,కందుల తానేష, మంద నరసింహ, బచ్చు శ్రీనివాస్, మైసొల్ల రామనర్సు, మైసొల్ల మచ్చ గిరి, బోడిగి ఆనంద్,రావుల పద్మారెడ్డి , ఆవుల శీను,లోడే లింగస్వామి , గంగాధరీ దయాకర్, మందుల నాగరాజు, రేగురి అమరేందర్, ఎదురు గట్లవెంకటేశం, పల్లెర్ల నరసింహ, బోధుగుల భాగ్యమ్మ , మందడి రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరు: జీఎస్టీని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పాలడుగు గ్రామంలో ప్రధాని నరేంద్రమోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గూదె మధుసూదన్‌యాదవ్, నాయకులు కొంపెల్లి గణేష్, ముక్కాముల గణేష్, ఆళ్ల శివప్రసాద్, కందికట్ల అజయ్, శివరాత్రి జనేష్, రాజు, సుందర్, ప్రవీణ్, హరిబాబు, పల్లపు హరీష్, బరిగెల శేఖర్, బరిగెల పుల్లయ్య, గుణగంటి అలేంధర్, శ్యామల నరేందర్, శ్రీహరి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించాలి

యాదగిరిగుట్ట రూరల్ : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని బాహుపేట గ్రామంలో శనివారం పల్లె పల్లెకు బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయం కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నిరుపేదలకు క్రమం తప్పకుండా రేషన్ బియ్యాన్ని ఇస్తున్న ఘనత మోదీ ప్రభుత్వానిదన్నారు . కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షురాలు మహేశ్వరి, గోవర్ధన్, సత్యనారాయణ, నారాయణ, రమేష్, సంతోష్, మహేష్, భాస్కర్ రాజు, మధు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ వైఫల్యంతోనే యూరియా కొరత


వలిగొండ పీఏసీఎస్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

వలిగొండ : యూరియా కొరత కేంద్ర ప్రభుత్వ వైఫల్యమేనని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాల్ రాజు అన్నారు. రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎంపీలు ఉన్న రాష్ట్రానికి సరిపడా యూరియాను తీసుకురాలేకపోతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిర్పంగి స్వామి, కూర శ్రీనివాస్, కొండే కిష్టయ్య, దుబ్బ లింగం, బూడిద మణెమ్మ, గర్దాసు నరసింహ,దయ్యాల మల్లేశం, కందగట్ల సాయి రెడ్డి, వేముల లక్ష్మయ్య, శీలం ఇందిర,చేగురి నగేష్, కొమ్ము స్వామి,పెద్దబోయిన భీమరాజు, బూడిద సైదులు,కోరబోయిన మహేష్, మైసొల్ల నరేందర్, రైతులు పాల్గొన్నారు.

రైతులకు సరిపడా యూరియా అందించాలి


భూదాన్‌పోచంపల్లి : పీఏసీఎస్ ఎదుట నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

భూదాన్‌పోచంపల్లి : రైతులకు సరిపడా యూరియా అందించాలని సీపీఎం మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి అన్నారు. యూరియా కొరతను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శనివారం పీఏసీఎస్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం మండల వ్యవసాయాధికారిణి శైలజకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గసభ్యులు పగిళ్ల లింగారెడ్డి, మంచాల మధు, నాయకులు బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, పానమోని కృష్ణ, గూడూరు కృష్ణారెడ్డి, జంగారెడ్డి, రాజు, అలీ తదితరులు పాల్గొన్నారు.


రామన్నపేట : వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రామన్నపేట : రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం, రైతుసంఘం నాయకులు యూరియాను అందుబాటులో ఉంచాలని కోరుతూ మండల వ్యవసాయాధికారికి వినతిపత్రం అందజేవారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్, విజయభాస్కర్, కల్లూరి నాగేష్, నాగటి ఉపేందర్, తొల్పునూరి శ్రీనివాస్, లెనిన్, వెంకటేశ్వర్లు, సత్యం, బండ జగన్మోహన్‌రెడ్డి రాము, లక్ష్మణ్, మల్లేష్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : రైతాంగం యూరియా కొరత లేకుండా చూడాలని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రం వద్ద శనివారం యూరియా కోసం క్యూ కట్టిన రైతులతో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతోనే యూరియా కొరత ఏర్పడిందని ఈ కార్యక్రమంలో మల్లేష్, సంజీవ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బీమా సౌకర్యం కల్పించాలి


మాట్లాడుతున్న సురేందర్

వలిగొండ : పంచాయతీ కార్మికులకు రూ.10లక్షల వ్యక్తిగత బీమా సౌకర్యం కల్పించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయమార్కెట్ యార్డులో పంచాయతీ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండలకమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాలు మారుతున్న పంచాయతీ కార్మికుల బతుకుల్లో మార్పు రావడం లేదన్నారు. ప్రభుత్వం కార్మికులకు ఇచ్చే చాలిచాలని వేతనం రెగ్యులర్‌గా ఇవ్వకుండా నెలల తరబడి పెండింగ్ లో పెట్టడం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పైళ్ల గణపతి రెడ్డి, బందెల బిక్షం, గడ్డం ఈశ్వర్, కొండే నర్సింహ, ఎడవెల్లి ఎల్లమ్మయ్య, ఉక్కుర్తి, రాములు, బోడ వెంకటేశం, జంగయ్య, స్వామి, మూర్తి, శ్రీను, సాయిలు, యాదగిరి, తాళ్ల సత్తయ్య, శంకర్, అంజమ్మ, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

చేనేత రుణమాఫీ అమలు చేయాలి


మాట్లాడుతున్న కర్నాటి పురుషోత్తం

భూదాన్‌పోచంపల్లి : చేనేత కార్మికులందరికీ చేనేత రుణ మాఫీ చేయాలని చేనేత జనసమాఖ్య జిల్లా అధ్యక్షుడు కర్నాటి పురుషోత్తం అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేనేత రుణమాఫీ ప్రకటించి 13నెలలు గడుస్తున్న నేటికి అమలుకు నోచుకోలేదన్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు వేశాల మురళి, ప్రధానకార్యదర్శి ఆటిపాముల మహేందర్, సహాయకార్యదర్శి ఈపూరి విష్ణు, కార్యవర్గ సభ్యులు ఏలే శ్రీను, గజ్జెల రామకృష్ణ, వడ్డేపల్లి విష్ణు పాల్గొన్నారు.

సదస్సును జయప్రదం చేయాలి

ఆలేరు : తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ప్రజా సదస్సును విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎంఏ ఇక్బాల్ కోరారు. శనివారం ఆలేరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. మొరిగాడి రమేష్,అశోక్,అంజయ్య, ఘనగాని మల్లేశం,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ప్రజా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను శనివారం సీపీఎం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మద్దెపురం రాజు, సీపీఎం మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ, బత్తిని భిక్షం, ఎండీ.ఖలీల్, సైదులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఈ నెల 9న నిర్వహించనున్న ప్రజా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక సీపీఎం నాయకులు శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, అంజయ్య, నర్సింహ, గుండు లక్ష్మి, భవాని, స్వరూప, రేణుక, సాయి, పద్మ పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం


స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ట్రినిటీ విద్యా సంస్థల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యాబోధనలు చేసి అలరించారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు,, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఆత్మకూరు(ఎం): ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో శనివారం రిటైర్డ్ టీచర్‌లు పరకాల నర్సయ్య, బాణాల షణ్ముఖచారిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ విష్ణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలోని వివేకానంద హైస్కూల్‌లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్రాంత ఉపాధ్యాయుడు పాఠశాల కరస్పాండెంట్ తిరుగుల మల్లికార్జున్ మోడల్‌స్కూల్ కరస్పాండెంట్ టి.మమతలను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు.

వైభవంగా గణనాథుడి శోభాయాత్ర


ఆత్మకూరు(ఎం) : వినాయకుడి శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు


ఆలేరురూరల్ : పూజలు చేస్తున్న మహిళలు


భూదాన్‌పోచంపల్లి : హరేరామ, హరేకృష్ణ కీర్తనలతో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు


భూదాన్‌పోచంపల్లి : శోభాయాత్రలో పాల్గొన్న అభినవ యూత్ సభ్యులు


వలిగొండ : నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు


మోత్కూరులో..


రామన్నపేట : నిధానపల్లిలో గణపతి వద్ద పూజలు చేస్తున్న సీఐ, ఎస్ఐ


మోత్కూరు : గణపతి పూజలో పాల్గొన్న యువకులు


యాదగిరిగుట్ట : గణేశ్ శోభాయాత్రలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

రూ.2.80లక్షలు పలికిన గణేశ్ లడ్డూ


చౌటుప్పల్ రూరల్ : వేలంలో దక్కించుకున్న లడ్డూతో మహిపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి శోభాయాత్రను శనివారం వైభవంగా నిర్వహించారు. లడ్డూ వేలంలో మునగాల మహిపాల్‌రెడ్డి పాల్గొని రూ.2,80,016కు దక్కించుకున్నారు. అదేవిధంగా పంతంగి గ్రామంలో నిర్వహించిన గణపతి లడ్డూ వేలంలో బీజేపీ నాయకుడు దిందు భాస్కర్ రూ.2,30,000కు దక్కించుకున్నారు.

తుర్కపల్లిలో రూ.లక్ష..

తుర్కపల్లి : మండల కేంద్రంలోని మార్కెట్ కాలనీలో శ్రీ విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి వద్ద లడ్డూ వేలాన్ని శనివారం నిర్వహించారు. బుర్రి రాము–మాదిరి దంపతులు రూ. లక్షకు లడ్డూను దక్కించుకున్నారు. కార్యక్రమంలో రమాకాంత్ శర్మ, బోయిని రాజు, గంగారబోయిన శివ, సతీష్‌కుమార్, శశి,బాను,తరుణ్ పాల్గొన్నారు.

రూ.70,116 పలికిన లడ్డూ

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని విల్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ శోభాయాత్ర శనివారం ఘనంగా నిర్వహించారు. లడ్డూను రూ. 70, 116కు కొండ్రాతి మహేష్ దక్కించుకున్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు జినకల సంతోష్, కిరణ్, నరేందర్‌రెడ్డి, వెంకన్న,అనిల్ నమేష నితిన్ కిరణ్, దుర్గా అఖీల్ రవి పాల్గొన్నారు.

నష్ట పరిహారం చెల్లించాలి

చౌటుప్పల్ : కాళేశ్వరం ప్రాజెక్టు కాల్వల నిర్మాణంలో తాటి, ఈత చెట్లు కోల్పోతున్న సొసైటీలకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాగీరు కిష్టయ్య శనివారం ఆర్డీవో శేఖర్‌రెడ్డికి వినతిప్రతం అందజేశారు. కార్యక్రమంలో కల్లుగీత సంఘం కార్మిక నాయకుడు అశోక్, మారగోని అశోక్, లక్ష్మయ్యగౌడ్ ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీలోని పద్మశాలీ కాలనీలో మురుగు కాల్వలు నిర్మించాలని కోరుతూ కాలనీవాసులు శనివారం కమిషనర్ కె.సతీష్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వంగరి రాములు, దుస్స భిక్షపతి, కొంగరి శ్రీను, అంజయ్య, పసునూరి రమేష్, పాండు, ఎలేందర్, అంబబాయి, రమ, రామలక్ష్మి పాల్గొన్నారు.